ప్రకాశం జిల్లా తేది:31.07.2024

ఇన్వెస్ట్మెంట్ సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ప్రకాశం పోలీసులు

✳ తక్కువ మొత్తంలో పెట్టుబడులు ఎక్కువ మొత్తంలో ఆదాయాలపేరుతో జరుగుతున్న మోసాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా SP శ్రీ A. R దామోదర్, IPS., గారు కోరారు.

✳ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌లు మరియు కంపెనీ బ్రాండ్‌ను పోలిన వెబ్‌సైట్‌లను రూపొందించి సైబర్ మోసగాళ్లు ఉపయోగించే సాధారణ వ్యూహాలను ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A. R దామోదర్, IPS., గారు పేర్కొన్నారు.

ఈ మోసపూరిత సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌ల ద్వారా స్టాక్ ఇన్వెస్ట్మెంట్ పై అనధికారిక కోర్సులు, చిట్కాలను అందిస్తాయని మరియు పెట్టుబడిదారులను ఆకర్షించడానికి అధిక రాబడిని హామీ ఇస్తారని SP గారు తెలిపారు. నకిలీ ఉద్యోగి ID కార్డులను WhatsApp ఛానెల్‌లు/ టెలిగ్రామ్ ఛానెల్‌ల ద్వారా పంపుతూ గ్రూపు సభ్యులను నమ్మించే ప్రయత్నం చేస్తారని ఎస్పీ గారు తెలిపారు. అలాగే, మొదట్లో తక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడులకు వచ్చిన లాభాలను నేరుగా బ్యాంకు అకౌంట్ కి పంపించి పెట్టుబడి పెట్టేవారికి నమ్మకం, ఆశ కలిగిస్తారు. తరువాత ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టేలా ప్రలోభ పెడతారు. అది నిజం అని నమ్మి అత్యాశతో ఎక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడులకు వచ్చిన లాభాలను బ్యాంకు అకౌంట్ కి పంపించకుండా తమ వెబ్ సైట్ లో చూపిస్తారు. అవి బ్యాంకు అకౌంట్ కి పంపించడానికి మరికొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలతో వలవేసి భారీ మొత్తంలో డబ్బు దోచేస్తారని ఎస్పీ గారు పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రకాశం పోలీసుల అవగాహన

✳ వాట్సాప్ గ్రూపుల ద్వారా హెచ్చరిక మెసేజ్ లు.

✳ ప్రకాశం పోలీసు సోషల్ మీడియా ద్వారా అవగాహవన పోస్టర్లు/వీడియోలు రూపొందించి షేర్ చేయడం.

✳ పోలీసు అధికారుల ద్వారా గ్రామ/పట్టణాల్లో అవగాహన సమావేశాల ద్వారా ప్రకాశం పోలీసులు నిత్యం ప్రజల్లో సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తున్నారని SP గారు చెప్పడంజరిగింది.

పెట్టుబడిదారులు తమను తాము రక్షించుకోవడానికి SP గారు సూచించిన ముఖ్య చర్యలు:

✳ SEBI రిజిస్ట్రేషన్ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ సభ్యత్వాన్ని తనిఖీ చేయడం ద్వారా బ్రోకర్ చట్టబద్ధతను ధృవీకరించండి.

✳ త్వరిత లాభాలను అందించే ఆఫర్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి.

✳ బ్రోకర్లతో పరస్పర ట్రాన్సక్షన్ చేస్తున్నప్పుడు అధికారిక కమ్యూనికేషన్ ఛానెల్‌లను మాత్రమే ఉపయోగించండి.

✳ వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయవద్దు.

✳ తెలియని ఇన్వెస్ట్మెంట్ ట్రేడింగ్ వాట్సాప్ /టెలిగ్రామ్ గ్రూపుల్లో జాయిన్ కావొద్దు, ఒకవేళ ఎవరైనా జాయిన్ చేస్తే వెంటనే ఎగ్జిట్ అయ్యి రిపోర్ట్ చేయండి.

✳ అనధికారిక లింక్ లను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చెయ్యొద్దు, అలాగే ఎటువంటి వాట్సాప్ /టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే *APK* ఫైల్స్ ను మొబైల్ నందు ఇన్స్టాల్ చేసుకోవద్దు

ఏదైనా సైబర్ మోసాన్ని వీలైనంత త్వరగా *cybercrime.gov.in* లో నమోదు చేయండి లేదా *1930*కి కాల్ చేయండి.

